క్లుప్తంగా

ఎమ్మెల్యే నివాళి



బుర్రి లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

త్రిపురారం: మండలంలోని బొర్రాయిపాలెం గ్రామపంచాయతీకి చెందిన బుర్రి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు బుధవారం బుర్రి లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ కలకొండ వెంకటమ్మ, పెద్దదేవులపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, కత్తి వెంకటేశ్వర్లు, రాయనబోయిన వెంకన్న, పుల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పెద్దఅడిశర్లపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ జెడ్పీ ఫ్లోర్ లీడర్, పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఐదుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో జెడ్పీ నిధులు రూ.20లక్షలతో మట్టి రోడ్డు పనులు మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఏవీరెడ్డి, పిల్లి సత్యశ్రీ, మధుసూదన్‌రెడ్డి, నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య, జిల్లా నాయకులు కుక్కల గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నెర్మటి సతీష్, పల్లె సత్యనారాయణ, వంగాల వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సహదేవుడు, రమేష్‌నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు

చందంపేట: నేరెడుగొమ్ము మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సర్వే నంబర్ 8/2లో అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి శైలేందర్‌ను వివరణ కోరగా.. సదరు వెంచర్‌కు ఎలాంటి అనుమతులు లేవని, అనుమతులు తీసుకోవాలని నోటీసు జారీచేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు.

నాయకుల పరామర్శ

పెద్దవూర: మండలంలోని నాయినవానికుంట గ్రామానికి చెందిన యాదవ ఉద్యోగుల సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు నడ్డి బాలరాజుయాదవ్ అమ్మమ్మ బొలిగొర్ల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్‌కుమార్ తదితరులు నాయినవానికుంట గ్రామానికి వెళ్లి మల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాలరాజుయాదవ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, జటావత్ రవినాయక్, పిల్లి అభినయ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా దేవతామూర్తుల ఉరేగింపు



లక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వామి ఉరేగింపులో పాల్గొన్న మాలధారులు

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలో బుధవారం లక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వాముల ఉరేగింపును ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మాలధారులు జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు, మాలధారులకు మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాలధారులు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనుమతి రద్దు చేసేవరకు పోరాడుతాం

మునుగోడు: ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసేంత వరకు పోరాడుతామని కిష్టాపురం ఎంపీటీసీ సభ్యుడు భీమనపల్లి సైదులు అన్నారు. బుధవారం ఆ గ్రామంలో అఖిల పక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ గ్రామంలోని కంపెనీని ఎలాగైతే రద్దు చేశారో అదేతరహాలో తమ గ్రామ శివారులో నిర్మిస్తున్న కంపెనీ అనుమతి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ నందిపాటి రాధారమేష్, ఉప సర్పంచ్ ఆకుల అనిల్, వార్డు సభ్యులు మారమ్మ, సతీష్, రవి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ

- మిర్యాలగూడ మున్సిపాలిటీలోని వార్డుల్లో తూతూమంత్రంగా ఫాగింగ్
- రోడ్ల పక్కనే దర్శనమిస్తున్న చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని మురికివాడల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో పాటు చెత్తతో నిండిన మురుగు కాల్వలు దర్శనమిస్తున్నాయి. రోడ్లపైనే గుంతలలో నీరు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి పెరిగి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది రోడ్ల పక్కన వేసిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రధానంగా పట్టణ శివారులోని తాళ్లగడ్డ, రాంనగర్ బంధం, గొల్లగూడెం, ఈదులగూడెం, ముత్తిరెడ్డికుంట, బాపూజీనగర్, వడ్డెరగూడెం, ప్రకాశ్‌నగర్, హనుమాన్‌పేట, అశోక్‌నగర్, శాంతినగర్, రామచంద్రాగూడెం, ఏడుకోట్లతండా, రాజీవ్‌నగర్ కాలనీల్లో మురుగు కాల్వల్లోని పూడికలు తీయకపోవడంతో పాటు ఎక్కడవేసిన చెత్త అక్కడే ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మురుగు కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఫాగింగ్ మిషన్ల కొరత..

మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డులకు గాను కేవలం పది మాత్రమే ఫాగింగ్ మిషన్లు ఉండటంతో దోమల నివారణకు మురుగు కాల్వల్లో ఫాగింగ్ చేసేందుకు మున్సిపల్ సిబ్బందికి కష్టతరంగా మారింది. అదేవిధంగా ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో నీరు నిలుస్తుండడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అనేక సార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేల రూపాయలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన ఫాగింగ్ మిషన్లను పారిశుద్ధ్య సిబ్బంది తూతూమంత్రంగానే ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. డీజిల్ ధరలు పెరిగిపోవడంతో ఎప్పుడో ఒకసారి ఫాగింగ్ చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



బాపూజీనగర్‌లోని ఎఫ్‌సీఐ గోదాం సమీపంలో ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు నీరు

మురుగు నీటితో ఇబ్బందులు



ఎఫ్‌సీఐ గోదాం సందులో గల ఖాళీ స్థలంలో మురుగునీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా వస్తున్నాయి. దీంతో జ్వరాల బారిన పడుతున్నాం. మున్సిపల్ సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదు. పందులు చనిపోతే ఈ మురుగు నీటిలోనే పడేస్తుండడంతో దుర్వాసన వస్తుంది. అధికారులు పట్టించుకుని చర్యలు తీసుకోవాలి.

– మాద్గుల పార్వతి, మిర్యాలగూడ

నోటీసులు జారీ చేస్తాం



మున్సిపాలిటీలో దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. సాధ్యమైనంత వరకు వార్డుల్లో ఫాగింగ్ చేయిస్తున్నాం, ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. ఏమైనా సమస్యలు ఉంటే సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం.

– రవీందర్‌సాగర్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్: గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను సమీకరించి ఉద్యమాల ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ఒత్తిడి తేవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పవచ్చని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు ముడావత్ రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, అయ్యూబ్, రామ్మూర్తి, పాదూరి శశిధర్‌రెడ్డి, సైదులు, శ్రీనివాస్, దయానందరెడ్డి, వెంకట్‌రెడ్డి, వాడపల్లి రమేష్ తదితరులున్నారు.

కంటి వెలుగు శిబిరంలో ఏర్పాట్ల పరిశీలన



అడవిదేవులపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో కంటి వెలుగు శిబిరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

అడవిదేవులపల్లి: తెలంగాణ ప్రభుత్వం గురువారం నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు మండల ప్రత్యేకాధికారి శ్రీద్వారక్, ఎంపీడీఓ షరీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, అహ్మద్, నిపున్, సీహెచ్ఓ షాహిద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

హాలియా: సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ ఫస్ట్ లెవల్ పరీక్షలో పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు హన్విక, కావ్య మ్యాథ్స్ ఒలింపియాడ్ ఫస్ట్ లెవల్ పరీక్షలో అద్భుతంగా రాణించి సెకండ్ లెవల్ పరీక్షకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ గోపినాయర్, మ్యాథ్స్, సైన్స్ ఉపాధ్యాయులు కాశయ్య, విష్ణు, మల్లికార్జున్, అంజిబాబు తదితరులు అభినందించారు.

300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలి

మిర్యాలగూడ: దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వలన ఈ వేసవిలో అధిక వేడి వెలువడి నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు అధికంగా ఉపయోగించే అవకాశం ఉన్నందున ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలకు 300యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందచేయాలని ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేడు బీసీ సింహగర్జన

నల్లగొండ: బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం జరిగే బీసీ విద్యార్థుల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, బీసీ సంఘం జాతీయ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లేపల్లి అంజిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

నల్లగొండ: పోలీస్ నియామకాల్లో భాగంగా చేపట్టిన ఈవెంట్స్‌లో జరిగిన అవకతవకలపై యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజారమేష్‌యాదవ్ పిలుపు మేరకు గురువారం నల్ల గొండ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు కోరారు. బుధవారం నల్లగొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువజన కాంగ్రెస్ నాయకుడు మామిడి కార్తీక్, యూత్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తబ్రేజ్, మర్రి దేవేందర్‌యాదవ్, నవీన్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌కు ఎంపిక

నల్లగొండ: రంగారెడ్డి జిల్లా పరిధిలోని నందిగామలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ టోర్నమెంట్‌కు నల్లగొండ పట్టణంలోని స్రవంతి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అఖిల్ ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్‌లో అఖిల్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అఖిల్‌ను స్రవంతి హైస్కూల్ కరస్పాండెంట్ వారణాసి రజనీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



హాలియా: నిందితుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



దేవరకొండ: రాస్తారోకో చేస్తున్న వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు

దేవరకొండ: పెద్దఅడిశర్లపల్లి మండల పరిధిలో అత్యాచారానికి గురై చనిపోయిన బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆలిండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న అన్నారు. ఈ మేరకు బుధవారం ఆలిండియా సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏకుల సురేష్, లక్ష్మీనారాయణ, గోపాల్, పరమేష్, సాయి, అంబేడ్కర్ తదితరులున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పున్న శైలజ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను మరింత కఠినతరం చేయాలని కోరారు. సమావేశంలో మోర శ్రీదేవి, గుర్రం విజయలక్ష్మి, చేరిపల్లి జయలక్ష్మి, శివపార్వతి తదితరులున్నారు.

ధర్నా, రాస్తారోకో..

బాలిక మృతికి కారణమైన నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై వివిధ విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, యూఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు కొర్ర రాంసింగ్, వంగూరి వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, నూనె సురేష్, బుడిగ వెంకటేష్, కార్తీక్ తదితరులున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ

బాలిక మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్, మహిళా ఇన్‌చార్జి అంకూరి శ్రావ్య, రాకేష్, ప్రభు, మధు, కమలాకర్, హరీష్, కార్తీక్, చందు తదితరులున్నారు.



కొండమల్లేపల్లిలో విద్యాసంస్థలు బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కఠిన చట్టాలు అమలు చేయాలి

పెద్దవూర: బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో జోగు రమేష్, ఈద వెంకటేశ్, ఖమ్మంపాటి రవి, పిడిగం రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుల దిష్టిబొమ్మ దహనం

హాలియా: పెద్దఅడిశర్లపల్లి మండలంలో బాలికపై అత్యాచారం చేసి ఆమె మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం హాలియా పట్టణంలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, సాయి, చందు, నాగరాజు, మహేష్, రాజు తదితరులు ఉన్నారు.



కొండమల్లేపల్లిలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: బాలికపై అత్యాచారం చేసి ఆమె మరణానికి కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో స్టూడెంట్ ఫర్ సేవా జిల్లా ఇన్‌చార్జి కొత్త అఖిల్, చిలువేరు మానస, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో రాస్తారోకో

గుర్రంపోడు: బాలిక మృతికి కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని మైలాపురం స్టేజీ వద్ద నల్లగొండ–దేవరకొండ ప్రధాన రహదారిపై పలు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, వరలక్ష్మి, నిమ్మల పద్మ, గుర్రంపోడు, పీఏపల్లి మండల కార్యదర్శులు కామేశ్వర్, విజయ్, సీఐటీయూ నాయకులు సర్వయ్య, శివ, ఎస్ఎఫ్ఐ, ఎమ్మార్పీఎస్, డీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్

కొండమల్లేపల్లి: బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ చేపట్టారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్, అనిల్, శివ, రమేశ్, అనూష, శిరీష తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్‌టీ రామారావు

మిర్యాలగూడ టౌన్: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు(ఎన్టీఆర్) తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి బత్తుల లక్ష్మారెడ్డితో పాటు టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర నాయకుడు నెల్లూరు దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావుతో పాటు టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అంజిబాబు, జడరాములు, సైదానాయక్, మాన్యానాయక్, కిషన్‌నాయక్, సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని చెరువుపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి టీడీపీ జిల్లా కన్వీనర్ నెల్లూరి దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ. జానిమియా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి, నాయకులు మామిడి నాగయ్య, పాల్వాయి సాగర్, మల్లారెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండ: ఎన్టీఆర్ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీసీసీ సభ్యుడు కేతావత్ బిల్యానాయక్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ గాజుల మురళి, టీడీపీ నాయకులు అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాలియాలో..

హాలియా: స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మువ్వా అరుణ్‌కుమార్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు ఉడ్తూరి నర్సింహారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకన్న, నిడమనూరు మండల అధ్యక్షుడు మంద తిరుపతయ్య, హరినాయక్, రమణారెడ్డి, వెంకన్న, సైదులు, హాలియా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వేముల రామస్వామి తదితరులు ఉన్నారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని నాయకునితండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేరావత్ మునినాయక్, బిక్షాలు, సేవా, రాజ్యమని, హనుమ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

నాగార్జునసాగర్: స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని కమలానెహ్రూ ఆస్పత్రిలో రోగులకు పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణ, నాగవర్ధన్, మల్లికార్జున్, ఖాసీం, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ: నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా కన్వీనర్ నెల్లూరి దుర్గాప్రసాద్



హాలియా: ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఖమ్మం తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



హాలియా: జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సంపత్‌కుమార్



త్రిపురారం: జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి


హాలియా: ఖమ్మం జిల్లాలో బుధవారం భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీ నుంచి ఆ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వాహనాలతో ర్యాలీ నిర్వహించి సభకు వెళ్లారు. ఈ ర్యాలీని పార్టీ రాష్ట్ర నాయకుడు సంపత్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

త్రిపురారం నుంచి..

త్రిపురారం: బీఆర్ఎస్ బహిరంగ సభకు త్రిపురారం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

కొండమల్లేపల్లి నుంచి..

కొండమల్లేపల్లి: ఖమ్మంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభకు మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, జబ్బు యాదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి తదితరులున్నారు.



కొండమల్లేపల్లి నుంచి బీఆర్ఎస్ సభకు తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

చందంపేట నుంచి..

చందంపేట: బీఆర్ఎస్ బహిరంగ సభకు నేరెడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య ఆధ్వర్యంలో సర్పంచులు బషీర్, నాగు, బావోజీ, చెన్నానాయక్, వడ్త్య బాలు తదితరులు బయల్దేరి వెళ్లారు. అదేవిధంగా చందంపేట నుంచి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, శంకర్‌రావు తదితరులు వెళ్లారు.